# దళిత హక్కుల ఉల్లంఘనపై చిత్తూరు ఎంపీకి ఫిర్యాదు

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 31**

చిత్తూరు జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు దళిత హక్కుల ఉల్లంఘనపై చిత్తూరు ఎంపీ.దగ్గుమల్ల ప్రసాద్ రావును జేఏసీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ కె.పి చంద్రకుమార్ కలిసి ఫిర్యాదు చేశారు. ఆదివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి దళితులపై జరుగుతున్న దాడులు, దళితహక్కుల ఉల్లంఘనపై మాట్లాడారు.అనంతరం పలమనేరు నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీల యువత ఉద్యోగ కల్పన లేకుండా పడుతున్న కష్టాలను వివరించి,దళిత భూముల పరిరక్షణ, దళిత రైతులకు వ్యవసాయ భద్రత కల్పించాలని కోరారు. దీనిపై ఎంపీ సానుకూలంగా స్పందించారని జేఏసీ వైస్ ప్రెసిడెంట్ చంద్రకుమార్ అన్నారు. ఇందులో సంఘ సభ్యులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# శ్రీ కాళహస్తి కేంద్రంగా
# రేషన్ బియ్యం దందా..!!

## సూళ్లూరుపేట, నెల్లూరు, చైన్నై వరకు రేషన్ మాఫియా లింకులు..!
## అర్ధరాత్రి పుట జిల్లా, రాష్ట్రాలు దాటుతున్న రేషన్ బియ్యం.
## మాముళ్ల మత్తులో అధికారులు..?

**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, ఆగస్టు 31**

శ్రీ కాళహస్తిలో రేషన్ బియ్యం అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. వాహనాల్లో టన్నులు కొద్ది రేషన్ బియ్యం అర్ధరాత్రులు జిల్లాలు, రాష్ట్రాలు దాటుతున్నాయి. నిఘా ఉంచి దాడులు చేయాల్సిన ప్రభుత్వ అధికారులు కాసుల కక్కుర్తి కారణంగా నీరుగారుతోంది. భారీగా పేదల బియ్యం అక్రమార్కుల ద్వారా రాష్ట్రాలు దాటిపోతునట్లు తెలుస్తుంది. అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కులకు ఈవ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కాసుల వర్షం కురిపిస్తూ ఉంది. తక్కువ ధరకు కొని ఇతర ప్రాంతాలకు తరలించి పేదలకు పంపిణీ చేయాల్సిన బియ్యం కొన్ని రేషన్ షాపుల నుంచి నేరుగా అక్రమార్కులు చెంతకు చేరుతున్నాయి. ఈ క్రమంలో భారీ ఎత్తున అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలుస్తోంది. నిఘా ఉంచాల్సిన అధికారులు ఎప్పుడో ఒకసారి వచ్చి చుట్టం చూపుగా పైపైన తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. సంబంధింత అధికారులకు సమాచారం ఇచ్చిన సమయాల్లో మాత్రమే మమా అనిపిస్తున్నారు.



అధికారులు తనిఖీ లేకపోవడంతో తరలింపుదారులు యదేచ్ఛగా తమ పని దర్జాగా కానిస్తున్నారు. పేదవాడు కడుపునిండా అన్నం తినాలనే సదుద్దేశంతో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పేదల కోసం బియ్యం పథకం ప్రారంభించారు. కాలానుగుణంగా ప్రభుత్వాలు రేషన్ బియ్యం పథకంలో మార్పులు చేర్పులు చేస్తు మరింత మంది ప్రజలకు బియ్యం అందేలా చర్యలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్నీ శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో కొందరు వ్యాపారులు రాబందుల్లా భుజిస్తున్నారు. పేదల కోసం ప్రభుత్వం ఇస్తున్న బియ్యాన్ని





కార్డుదారుల వద్దనే రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఓ చోట నిల్వ ఉంచి రాత్రి వేళల్లో జిల్లాలు రాష్ట్రాలు దాటిస్తున్నారు. అక్కడ





కొందరు అక్రమార్కులు అక్రమంగా పాలిష్ పట్టించి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. పేదలకు ఇచ్చే రేషన్ బియ్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకొని అక్రమార్కులు తమ జేబులు నింపుకుంటున్నారని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. కొద్ది రోజుల క్రితం నాయుడుపేటలో శ్రీ కాళహస్తి నుంచి అక్రమంగా తరలిస్తున్న రెండు లారీల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకోవడం జరిగింది. అయినా అక్రమార్కుల్లో నేటికీ ఏటువంటి మార్పు రాకుండా మరింత రెచ్చిపోయి అక్రమ బియ్యం వ్యాపారం చేస్తూనే ఉన్నారు. ఈ రేషన్ బియ్యం దందాను నియంత్రించడంలో ఎన్ఫోర్స్మెంట్ ,రెవెన్యూ, యంత్రాంగం పూర్తిగా విఫలం చెందిందని చెప్పాలి . ఇప్పటికైనా ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తే..అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేయవచ్చు.ఏది ఏమైనా శ్రీ కాళహస్తి కేంద్రంగా జరుగుతున్న అక్రమ రేషన్ మాఫియా పై ఉన్నతాధికారులు రంగంలో దిగి పేదల బియ్యం పక్కదారి పట్టకుండా, రాష్ట్రాలు దాటకుండా అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# గణనాధుడికి ఘనంగా వీడ్కోలు... కన్నుల పండగగా శోబయాత్రులు....

## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్లతో పహారా...
## సీతారాంపురం పంచాయతీ లో లడ్డు వేలం పాట 215000. దక్కించుకున్న తోట మనోజ్ కుమార్....





**సీతారాంపురం పెన్ పవర్-ఆగస్ట్ 31..**

వినాయక చవితి ఉత్సవాల పురస్కరించుకొని సీతారాంపురం మండలంలో మరియు సీతారాంపురం పంచాయతీలో ఆదివారం అంగరంగ వైభవంగా గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. ఆదివారం 5వ రోజు కావడంతో ఈ సందర్భంగా ఘననాథుడికి ధూప దీప నైవేద్యాలు చేసి ట్రాక్టర్ల పై గణనాథుని ప్రత్యేకంగా అలంకరించి భాజా భజంత్రీలు మధ్య డప్పు వాయిద్యాలు డీజేల సందడితో భక్తులు బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ కోలాహలంగా గణనాధుని నిమజ్జనానికి తీసుకువెళ్తూ నృత్యాలు టపాకాయలు పేలుస్తూ ఆనందహేలీలతో నిమజ్జనోత్సవానికి తీసుకువెళ్లారు. సీతారాంపురం పంచాయతీలో పడమటి వీధి కోటవీధి కురవ వీధి బెస్త కాలనీ నారాయణపేట మొదలగు బొమ్మలన్నీ ఈరోజు నిమజ్జనానికి బయలుదేరి వెళ్లాయి. సీతారాంపురం పంచాయతీలో మొట్టమొదటిసారిగా 215000. లడ్డు వేలంపాట ఏడవ వార్డు మెంబర్ తోట మనోజ్ కుమార్ పాడి లడ్డును దక్కించుకున్నాడు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా. డ్రోన్లపహారా తో పోలీసు వారు జాగ్రత్తగా నిమజ్జనోత్సవం కార్యక్రమాన్ని చూశారు.

# మన్ కీ బాత్‌కు ప్రపంచవ్యాప్తంగా స్పందన డా.చంద్రప్ప













**శ్రీకాళహస్తి,పెన్ పవర్, ఆగస్టు 31**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోందని బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప అభిప్రాయపడ్డారు. ఆదివారం ఆయన కుటుంబ సభ్యులు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కంద్రిగ ఉమ గారు, 109 వ పోలింగ్ బూత్ అధ్యక్షురాలు ప్రియాంక, పోలింగ్ బూత్ సభ్యులు పరంజ్యోతి, వార్డు సభ్యులు తో కలసి టీవీలో ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ప్రతి నెల చివరి ఆదివారం ప్రసారమయ్యే ఈ కార్యక్రమం దేశ ప్రజలకు ప్రేరణాత్మకంగా మారిందని ఆయన పేర్కొన్నారు. మోదీ గారు తన మనసులో మాటలను ప్రజలతో పంచుకుంటూ, సామాజిక, సాంస్కృతిక, శాస్త్రీయ, క్రీడా రంగాలతో పాటు అభివృద్ధి అంశాలపై విలువైన సందేశాలను అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మధ్యప్రదేశ్‌లోని యువ ఫుట్‌బాల్ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రస్తావించారని, అది విన్న జపాన్‌కు చెందిన ఒక సంస్థ ఆ క్రీడాకారులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి ముందుకు రావడం ఈ కార్యక్రమ ప్రభావానికి నిదర్శనమని చంద్రప్ప వివరించారు. ప్రధాని ప్రసంగాల ద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది మందికి ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెరుగుతోందని, ప్రతి ఒక్కరూ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించి అందులోని స్ఫూర్తిని ఆచరణలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలి. ఏ. పి టీ. ఎఫ్.





**వెంకటాచలం, (పెన్ పవర్) ఆగస్టు 31**

మండల కేంద్రంలోని వెంకటాచలంలో ఆదివారం ఏ. పి. టి.ఎఫ్ కార్యవర్గ సమావేశం మండలం లో జరిగింది ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షులు. దశరథ రాములు మాట్లాడుతూ..... వెంటనే ప్రభుత్వం పి. ఆర్. సి ప్రకటించాలని , డి. ఏ. లు మంజూరు చేయాలని, అలానే ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేయాలి అని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి హజరత్ మాట్లాడుతూ... ఉపాధ్యాయుల పై రుద్దుతున్న పరీక్షల అసెస్మెంట్ బుక్స్ ఉపాధ్యాయులపై రుద్దటం సరికాదని గతంలో మాదిరిగానే పరీక్షలు నిర్వహించాలని కోరారు. తదనంతరం మండల నూతన కమిటీ నీ ఎన్నుకోవటం జరిగింది. అధ్యక్షుడుగా టి. నారాయణ. గౌరవ అధ్యక్షుడు గుర్రం. వెంకటేశ్వర్లు. ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసులు రెడ్డి. ఉపాధ్యక్షులు ఓ. సురేష్,డి. శుభహాన్, కె. వెంకటేశ్వర్లురెడ్డి రమేష్ బాబు, కే. ఆదికుమారి, కార్యదర్శులు బి. సురేష్, ఆర్. శ్రీనివాసులు, ఏ. కృష్ణమూర్తి, చంద్ర శేఖర్, పి. నాగమణి, జిల్లా కౌన్సిలర్స్ గా 7 మందిని, ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది.

## కలియుగ భగీరథుడు చంద్రబాబు నాయుడు శ్రీ కాళహస్తి పట్టణ తెదేపా అధ్యక్షుడు. జి.విజయకుమార్



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, ఆగష్టు 31**

తెలుగుదేశం పార్టీ ఏర్పడిన సమయం నుండి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సాగు నీటికి, తాగునీటికి ప్రాధాన్యత ఇస్తూ, రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు,లిఫ్ట్ ఇరిగేషన్లు నిర్మించి ఆంధ్ర రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేసారని ఆయన వేసిన భాటలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నడుస్తున్నారని శ్రీ కాళహస్తి తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు జి. విజయకుమార్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను కడపలోని పులివెందులకు, చిత్తూరు జిల్లాకు సాగునీరు, తాగునీరు అందించిన రైతు బాంధవుడు చంద్రబాబు నాయుడు అని జి. విజయకుమార్ కొనియాడారు. 2024లో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 15 నెలల కాలంలో 3890 కోట్లు కేటాయించి రాయలసీమని రతనాల సీమ చేయడానికి యుద్ధ ప్రతిపాదకన, హంద్రీనీవా ప్రాజెక్టు పనులు పూర్తిచేసి ఆంధ్ర రాష్ట్రానికి చివరి నియోజకవర్గమైన కుప్పంకు కృష్ణా జలాలని అందిస్తున్నారన్నారని జి. విజయకుమార్ తెలిపారు.

## మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన సోమిరెడ్డి



**వెంకటాచలం, (పెన్ పవర్) ఆగష్టు 31**

వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్టు ప్రాంగణంలో ఆదివారం మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుతో మర్యాదపూర్వకంగా కలిసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. వెంకయ్య నాయుడి యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు సర్వేపల్లి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ఇంకా చేయాల్సిన అంశాలపై చర్చించిన సోమిరెడ్డి.

## పార్టీ జెండాను మోసిన వారికి ఎప్పుడూ సుస్థిర స్థానమే...!!

**““ చిల్లకూరు సొసైటీ అధ్యక్షునిగా కె.వి నాయుడు “**

**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 31**

తెలుగుదేశం స్థాపించిన నాటి నుండి నేటి వరకు పార్టీ జెండాలు మోసిన ప్రతి నాయకుడు, కార్యకర్తలకు పార్టీ అధిష్టానం ప్రత్యేక గుర్తింపుని ఇస్తోంది. ఈ క్రమంలోనే పెళ్లకూరు మండలం, రావులపాడు గ్రామానికి చెందిన కొచ్చర్ల. వెంకటరమణ నాయుడు అలియాస్ కె వి నాయుడు పసుపు జెండా చేతపట్టిన నాటినుండి నేటి వరకు తెదేపా పార్టీలో కీలక పాత్ర పోషిస్తూ పార్టీ వీడకుండా, పార్టీ అభివృద్ధికి పాటుపడుతూ, ఎమ్మెల్యేగా పోటీ చేసిన నెలవల విజయశ్రీ విజయానికి కూడా కృషి చేశారు. కష్టానికి.. ఎప్పుడు ఫలితం దక్కుతుంది. అన్న పెద్దల సామెత నేడు నెరవేరింది. ఆయన పార్టీకి చేస్తున్న సేవకు గుర్తుగా సూళ్లూరుపేట శాసన సభ్యురాలు నెలవల. విజయశ్రీ, మాజీ ఎంపీ - నియోజకవర్గ పార్టీ ఇంచార్జి నెలవల. సుబ్రహ్మణ్యం లు పెళ్లకూరు మండలం, చిల్లకూరు పి ఎ సి ఎస్ అధ్యక్షునిగా ఎన్నుకోవడంతో మండల పార్టీ క్యాడర్ లో ఆనందాలు వెల్లి విరుస్తున్నాయి. పార్టీ అభివృద్ధితో పాటు, పిఎసిఎస్ సొసైటీ అభివృద్ధి, అన్నదాతలకు అండగా నిలిచే ఓ మంచి వ్యక్తి అని కూడా పార్టీ క్యాడర్లో ప్రశంసలు ఉన్నాయి.



# తెలుగు భాషా దినోత్సవ సంబరాలు

## తెలుగు తేజం సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు







**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 31**

తెలుగు భాషా దినోత్సవ సంబరాల్లో భాగంగా శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని టౌన్ హాల్లో వ్యవహారిక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు తేజం సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, తెలుగు భాషా దినోత్సవ ప్రత్యేకతల గురించి వివరించారు. సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవం మన మాతృభాషకు గొప్ప గౌరవాన్ని చేర్చే పవిత్ర దినం. వ్యవహారిక భాషా ఉద్యమానికి మూలస్తంభం. గ్రాంధిక భాష బదులు సామాన్యులకు అర్థమయ్యే సరళ వాడుక భాషను ప్రోత్సహించి, తెలుగు సాహిత్యాన్ని ప్రజలకు చేరువ చేశారు అని అన్నారు. ఈ ఉద్యమం వల్ల మన భాష పాఠశాలలు, ఇళ్లు, పని స్థలాలకు చేరి, ప్రజల భాషగా మారింది అని వివరించారు. తెలుగు భాషా దినోత్సవ ప్రత్యేకతల గురించి మాట్లాడుతూ ఈ దినోత్సవం మన తెలుగు భాష గొప్పతనాన్ని, వైవిధ్యాన్ని చాటి చెప్పే అవకాశం. దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు కీర్తించిన మన భాష, ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్గా ప్రపంచవ్యాప్తంగా పేరుపొందింది. ఇది భారతదేశంలో 22 అధికారిక భాషల్లో ఒకటిగా, హిందీ, బెంగాలీ తర్వాత మూడవ అత్యధిక మాట్లాడే భాష. 2008లో ప్రాచీన భాషగా గుర్తింపు పొందింది. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి కార్యక్రమాలు నిర్వహించి, తెలుగు పరిరక్షణకు చైతన్యం పెంచుకుంటారు అని అన్నారు. ప్రభుత్వం నిధులు, అవార్డులు అందించి, భాష అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. యూనెస్కో ప్రకారం 2025 నాటికి భారతదేశంలో కేవలం 5 భాషలు మాత్రమే మిగిలే అవకాశం ఉంది. కాబట్టి, తెలుగు మనుగడ కోసం ప్రతి తెలుగువాడూ బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సభలో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ గౌరవ మహిళా అధ్యక్షురాలు శాంతి భాయ్, జిల్లా గౌరవ మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి పాల్గొన్నారు.




## పదవులు అందుకున్న నాయకులు ఎమ్మెల్యే విజయశ్రీ, ఇంచార్జి నెలవలకు సన్మానం







**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 31**

పార్టీలో పనిచేసిన వారికే పదవులు దక్కాయి. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పెళ్లకూరు మండలం చిల్లకూరు పిఎసిఎస్ సొసైటీ అధ్యక్షునిగా కేవీ నాయుడు ను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతగా ఆయన ఆదివారం నియోజకవర్గ ఇన్చార్జి నెలల సుబ్రహ్మణ్యం నివాసంలో ఆయనతోపాటు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీని ఘనంగా సన్మానించారు. ఎన్నికైన కమిటీ సభ్యులు పెళ్లకూరు గోపాల్ కృష్ణ, ఎద్దల రామకృష్ణారెడ్డి కూడా ఎమ్మెల్యేని పూల మాల, శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పదవిని అలంకార ప్రాయంకా కాకుండా, బాధ్యతగా తీసుకొని రైతుల కు అందుబాటులో ఉంటూ అవసరమైన సేవలు అందించి మంచి నాయకులుగా గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పెళ్ల కూరు కు రానున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 31**

సింహపురి ముద్దుబిడ్డ మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు. వెంకయ్య నాయుడు సోమవారం పెళ్లకూరు మండల కేంద్రంలో జరగనున్న పలు కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా రానున్నారు. ఈ నేపథ్యంలో శాంతి భద్రతల దృష్ట్యా ఆయన రానున్న ప్రాంతమైన పెళ్లకూరులోని చాగణం లలితమ్మ - భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ప్రాంతంలో జరుగుతున్న ఏర్పాటులను డి.ఎస్.పి చెంచు బాబు, సి ఐ సంగమేశ్వర రావు, ఎస్సై కె. నాగరాజు పరిశీలించారు. ట్రస్ట్ యాజమాన్యంతో ఏర్పాట్లపై ఆరా తీశారు. ఈ కార్యక్రమానికి విచ్చేయుచున్న ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు భద్రత దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలన్నీటిని పరిశీలించారు.



## పల్నాడు జిల్లాకు మహాకవి గుర్రం జాషువా పేరు పెట్టాలి





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 31**

పల్నాడు జిల్లాకు మహాకవి గుర్రం జాషువా పేరు పెట్టాలి కోరుతూ నరసరావుపేటలో రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం నాడు జరిగింది. ఈ కార్యక్రమాన్ని పల్నాడు గుర్రం జాషువా జిల్లా సాధన సమితి, బలహీన వర్గాల ఐక్యవేదిక, బీసీ సంక్షేమ సంఘాలు నిర్వహించాయి. ఈ సమావేశానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ ప్రెస్ మీట్ లో అయన మాట్లాడుతూ గుర్రం జాషువాను ఒక గొప్ప సామాజిక సంస్కర్తగా అభివర్ణించారు. ఆయన గబ్బిలం, కృష్ణ చరిత్ర వంటి రచనలు జాతి వివక్షపై పోరాటానికి, సామాజిక చైతన్యానికి ప్రేరణనిచ్చాయని చెప్పారు. వినుకొండకు చెందిన గుర్రం జాషువా మనకు గర్వకారణం. జిల్లాకు ఆయన పేరు పెట్టడం అవసరం. కులం, మతం వెంట పరుగెత్తే సమాజంలో అభ్యుదయ భావాలు, సామాజిక సమానత్వం కోసం పనిచేయాలి అని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ కూడా జాషువా సాహిత్యం, సామాజిక సేవలను కొనియాడారు. పల్నాడు జిల్లా నామకరణం కోసం ప్రభుత్వాన్ని కోరేందుకు ఈ సమావేశం బలమైన వేదికగా నిలిచింది.

## తెలుగు భాషా సేవ పురస్కారాన్ని అందుకున్న"గుర్రం"



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 31**

తెలుగు భాషకు చేసిన సేవలకు గాను భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్ కు లభించింది. పల్నాడు జిల్లా నరసరావుపేటలో భువనచంద్ర టౌన్ హాల్లో శ్రీ శ్రీ కళావేదిక తెలుగు భాషా దినోత్సవ సంబరాల సందర్భంగా తెలుగు తేజం,తెలుగు భాషా సేవా పురస్కారం ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్ కు శ్రీ కళా వేదిక మేనేజింగ్ డైరెక్టర్ కత్తిమండ ప్రతాప్,జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరి భూషణం చేతుల మీదగా ఆదివారం నరసరావుపేటలో అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ తెలుగు భాషా,తెలుగు వైభవం,తెలుగు పాటలు,ప్రతి సాంప్రదాయాల అభివృద్ధికి వివిధ రంగాల ద్వారా చేసిన సేవలు గుర్తింపుగా ఈ అవార్డు అనుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారావు,హరిప్రసాద్,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి తరలివెళ్లుతున్న గణనాథులు

## అధిక ధరల్లో గణేష్ లడ్డులను దక్కించుకున్న భక్తులు







**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 31**

గిద్దలూరు , పరిసర గ్రామాల్లో వినాయక ఖస్వామి నవరాత్రి ఉత్సవాలలో మండపాల్లో వెలసిన గణనాథులు గత ఐదురోజులుగా పూజలందుకుని ఆదివారం గంగమ్మ వడిలో చేరేందుకు శోభాయాత్ర గా బయలుదేరారు. గత ఐదు రోజులుగా ప్రత్యేక పూజలు అందుకుని భక్తుల భజనలు సాంస్కృతిక కార్యక్రమాలు , వివిధ సేవలు అందుకున్న గణపయ్యలు భక్తులకు ఆశీస్సులు అందజేసి గంగమ్మ ఒడిలోకి చేరుతున్నారు. ఈఏడాది వినాయక చవితి నవరాత్రిళ్ళు మంచి వర్గాల్లో ముగుస్తున్నాయి. గణేశుని తన ఒడిలోకి చేర్చుకునేందుకు గంగమ్మ తో అన్ని జలాశయాలు నిండుకుండాల వున్నాయి. గిద్దలూరు సమీపంలో ని భీమలింగేశ్వర ఆలయం చెంత సగిలేరు, రాజుపాలెం చెరువు , గుండ్లమోటు,తదితర ప్రాంతాలకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వినాయక మండపాల్లో ఏర్పాటు చేసిన లడ్డులను వేలం పాట నిర్వహించారు. భారీమొత్తంలో వేలం పాడి దక్కించుకున్నారు. లడ్డు వేలం ఒక సాంప్రదాయం గా మారింది. గిద్దలూరు మండలం అంబవరం గ్రామంలో లక్షా మూడువేల ఐదువందలకు రంగనాయకులు అనే భక్తుడు, ముండ్లపాడులో రూ20 వేల 116 లకు , పట్టణంలో జువిళ్ళ భావి గణేష్ లడ్డు పల్లె శేషమ్మ,శ్రీరామ్ నగర్లో 25 వేల500 లకు , రాచర్ల రోడ్డు సాయిబాబా మందిరం సమీపంలో లడ్డును ఎమ్ దిలీప్ కుమార్ 1లక్షా 95వేల 116లకు దక్కించుకున్నారు . గణనాథుల శోభాయాత్ర శోభాయమానంగా సాగింది భాజాభజంత్రీల మోత లు కుర్రకారుల కేరింతలు, గులములు చల్లుకుంటూ డి జె ల శబ్దాలు నృత్యాల మధ్య అంగరంగ వైభవంగా సాగింది.



# మహా గణపతి ఆశీస్సులతో మరింత అభివృద్ధి దిశగా గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్.31**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదివారం రోజు నియోజకవర్గంలో పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భక్తులకు స్వయంగా అన్నదానం వడ్డించారు. ప్రధానంగా 38వ డివిజన్ బృందావన్ గార్డెన్స్ మెయిన్ రోడ్, 39వ డివిజన్ మారుతి నగర్, గుజ్జనగుండ్ల సెంటర్, ఉద్యోగ నగర్ తదితర ప్రాంతాల్లోని గణపతి మండపాల్లో ఎమ్మెల్యే పూజలు చేశారు. అనంతరం బృందావన్ గార్డెన్స్, గుజ్జనగుండ్ల సెంటర్, 31వ డివిజన్ ఏటి అగ్రహారం జీరో లైన్, 30వ డివిజన్ ఏటి అగ్రహారం 7వ లైన్‌లలో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ.... “నియోజకవర్గంలో జరుగుతున్న శుభ్రతా కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాలను మెరుగుపరుస్తున్నాయి. గణపతి ఆశీస్సులతో గుంటూరు పశ్చిమ మరింత ముందుకు సాగుతుంది” అని పేర్కొన్నారు.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా, నాలుగు అనాథ ఆశ్రమాలకు నిత్యావసర సరుకులు పంపిణీ..






**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్.31**

కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా, సౌత్ ఆఫ్రికా జనసేన వింగ్ అధ్యక్షుడు గనిమిశెట్టి రామకోటయ్య కుమారుడు, గనిమిశెట్టి నరసయ్య తమ్ముడు గనిమిశెట్టి శ్రీనివాసరావు సహకారంతో, దాచేపల్లి మండల అధ్యక్షుడు పాముల కిషోర్ ఆధ్వర్యంలో, నాలుగు అనాథ ఆశ్రమాలకు ఒక్క నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేయబడును. ఈ కార్యక్రమంలో జనసైనికులు, వీరమహిళలు, కూటమి నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా మనవి. ఇట్లు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పాముల కిషోర్.

# సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో మహాకవి ఆరుద్ర శత జయంతి కార్యక్రమం

**చిలకలూరిపేట, పెన్ పవర్, ఆగస్ట్ 31**

జన విజ్ఞాన వేదిక మరియు షేక్ లాలూ దాదా సాహెబ్ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో మహాకవి ఆరుద్ర శత జయంతి కార్యక్రమం జరిగింది. సాహితీ విమర్శకులు డా.పీ.వీ. సుబ్బారావు పాల్గొని ఆరుద్ర జీవిత విశేషాలు, వారు రాసిన రచనలు గురించి విద్యార్థులకు వివరించారు. ఆరుద్ర రాసిన పాటలు పాడి వినిపించారు. ఈ సందర్భంగా వెయ్యి రూపాయల విలువైన 25 రకాల బాలసాహిత్య పుస్తకాలను హాస్టల్ గ్రంథాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా.దార్ల బుజ్జిబాబు, లాలూ దాదా సాహెబ్ సేవా సమితి అధ్యక్షులు షేక్ సిద్ధాంతి కరిముల్లా, వైయంసియే అధ్యక్షులు చుక్క విన్సెంట్ పాల్, హాస్టల్ వార్డన్ అంకమ్మ రాజు తదితరులున్నారు.




# మంచి సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు - హీరో నారా రోహిత్





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఆగష్టు 31**

తెలుగు ప్రేక్షకులు మంచి సినిమాలు ఆదరించడంలో ఎప్పుడూ ముందుంటారని సుందరకాండ చిత్రాన్ని విజయవంతం చేసి అది మరోసారి రుజువు చేశారని సుందరకాండ చిత్రం హీరో నారా రోహిత్ పేర్కొన్నారు. ఆదివారం తను హీరోగా నటించిన సుందరకాండ చిత్ర విజయోత్సవ ర్యాలీ సందర్భంగా స్థానిక గోరంట్ల మల్టీప్లెక్స్ లో ప్రేక్షకులను కలిసి తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు విచ్చేసి ప్రముఖ సినీ నటులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ హీరోగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా థియేటర్ యాజమాన్యం ఏర్పాటు చేసిన కేకును హీరో రోహిత్ తో కలిసి కట్ చేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ రావు మాట్లాడుతూ సినీ రంగంలో హీరోగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని నారా రోహిత్ ఏర్పరుచుకున్నారని, సందేశాత్మక చిత్రాలతో పాటు వినోదాత్మక చిత్రాలలో నటిస్తూ రోహిత్ తెలుగు సినీ ప్రేక్షకులను అలరిస్తున్నారని అన్నారు. హీరోయిన్ విర్తి, దర్శకుడు వెంకటేష్, నిర్మాత శ్యామ్ సినిమాను ఇంతటి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలియజేశారు. థియేటర్ యాజమాన్యం గోరంట్ల వీరనారాయణ బాబు, గోరంట్ల ఓంకార్ లు చిత్ర బృందాన్ని సాదరంగా ఆహ్వానం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారు మదన్, తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పఠాన్ హనీఫ్ ఖాన్, బొడ్డపాటి వెంకట్, నాగిశెట్టి మధుసూదన రావు, షేక్ సిలార్, నారా రోహిత్ అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# గణేశుని పూజ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగష్టు 31**

మండల పరిధిలోని కోవిలంపాడు గ్రామంలో ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఆదివారం గ్రామ సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి గ్రామస్తులు గోను బ్రదర్స్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లెల్ల అడవి రెడ్డి, గోను సాయి రెడ్డి తో కలిసి వినాయక మండపంను సందర్శించి గణేశుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి




**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగష్టు 31**

ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం కనిగిరి పట్టణంలోని పామూరు బస్టాండ్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్బంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దౌర్జన్యాలు, అన్యాయాలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో, వాటి నిరోధానికి ప్రభుత్వం పలు చట్టాలు అమలు చేస్తోందని అన్నారు. పి.సి.ఆర్. చట్టం %--%1955 ద్వారా అస్పృశ్యత నిర్మూలనకు, ఎస్సీ, ఎస్టీల (అత్యాచారాల నిరోధక) చట్టం %--% 1989 ద్వారా కులాధారిత హింస, అవమానాలు, భూముల హరణ, సామాజిక బహిష్కరణ వంటి దౌర్జన్యాలను అరికట్టేందుకు ప్రత్యేక నిబంధనలు కల్పించబడ్డాయని అవగాహన కలిగించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుసయ్యద్ షాహిద్ మాట్లాడుతూ ఈచట్టాల ప్రకారం బాధితులకు తక్షణ ఉపశమనం, పునరావాసం కల్పించబడుతుందని అన్నారు. నేరస్తులపై తక్షణ అరెస్టు, ప్రత్యేక న్యాయస్థానాల ద్వారా వేగవంతమైన విచారణ జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ చట్టాలపై అవగాహన పెంచుకుని, ఎస్సీ, ఎస్టీలపై జరిగే దౌర్జన్యాలను నిరోధించేందుకు ముందుకు రావాలని సామాజిక సమానత్వం, న్యాయం, గౌరవం సాధనలో ఇది ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యాముల్ గెర్షోమ్, అర్నూరి తిరుపతయ్య, పోలీస్ శాఖ సీతారాం, మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నారాయణస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు







**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 31**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు ఆదివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకోత్సవం, గోపూజ, మహా నైవేద్యం అర్చకుల వేదమంత్రాల నడుమ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భముగా అర్చకులు మంకాళ ప్రసాద్ శర్మ పంచామృతాలతో స్వామివారి మూల విరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను అభిషేకం పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరణ చేసి శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భజంత్రీల మేళతాళాల నడుమ వేదమంత్రాలతో గోశాలలో గోపూజ కార్యక్రమం,ఆలయ ఆవరణం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని మహా నైవేద్యంగా స్వామివారికి సమర్పించారు. భక్తులు ఆలయానికి పూజా సామాగ్రి ప్లాస్టిక్ సంచులు బదులు వెదురు బుట్టలతో రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమాలలో మండల టిడిపి నాయకులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు గోత్రనామాలతో భక్తులను ఆశీర్వదించి పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు తదుపరి భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, బొబ్బూరి రమేష్, ప్రకాశం జిల్లా షీఫ్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి,బత్తుల వెంకటాద్రి, మాజీ ఎంపీపీ తోడేటి అల్లూరయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు అమడసాని బాలకేశవరెడ్డి, మిరియం లక్ష్మీనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు దొనపాటి మోహన్ రెడ్డి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, కోనంగి వెంకట కొండయ్య, సందలూరి బాల కాసయ్య, భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 1వ తేదీ ఎర్రపల్లె, బ్రాహ్మణపల్లె గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం**

**3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం**



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 31**

కొమరోలు మండలంలోని బ్రాహ్మణపల్లి పంచాయతీలో గల ఎర్రపల్లె, బ్రాహ్మణపల్లె గ్రామాలకు ఈనెల 1వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో అమలు జరుగుతున్న ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా కొత్త లైన్లు ఏర్పాటు కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 1వ తేదీ సోమవారం ఎర్రపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలలో కొత్త లైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. అందువల్ల ఆ రెండు గ్రామాలకు సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లుగా ఆయన చెప్పారు .కావున సదరు రెండు గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ప్రత్యమ్నాయ ఏర్పాటు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని శ్రీనివాసులు కోరారు.

## కదిరి బాబురావు విద్యాసంస్థలలో నిమజ్జనం వేడుకలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 31**

కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాలల ఆవరణలో విద్యార్థులు వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గత మూడు రోజులుగా గణనాధునికి ప్రత్యేకంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం రాత్రి వినాయకుని నిమజ్జనం సందర్భంగా బాణా సంచా వేడుకలు ,మంగళ వాయిద్యాల నడుమ విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా గులాములు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాక్టర్ పై వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి కోవిలంపాడు ,మిట్టపాలెం ,భద్రాయపల్లె గ్రామాలమీదుగా గ్రామోత్సవం నిర్వహించారు .అనంతరం మన్నేరు వాగులో వినాయక నిమజ్జనం చేశారు.

## విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 31**




మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాన్ని ఆదివారం మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు సందర్శించి జవిఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక స్వామి వారి కృపా కరుణ కటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని,తొలిపూజ అందుకునే ఆ గణనాథుని దయతో ఏ విఘ్నాలు కలుగకుండా అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో విలసిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు దుశ్శాలువతో ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, గ్రామ టిడిపి అధ్యక్షుడు అమడసాని బాలకేశవరెడ్డి, గోను చంద్రశేఖర్ రెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు దొనపాటి మోహన్ రెడ్డి, గ్రామ మాజీ టిడిపి అధ్యక్షుడు గోను శ్రీనివాసులు రెడ్డి, బత్తుల వెంకటాద్రి, కోనంగి వెంకట కొండయ్య, సందలూరి బాలకాశయ్య,ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వినాయకుని నిమర్జనం

**ఇందిర ఇంజనీరింగ్ కళాశాలలో లడ్డు వేలంపాట**

**45 వేలకు దక్కించుకున్న లైబ్రరియన్ ప్రకాష్ రావు**

**పూజా కార్యక్రమంలో పాల్గొన్న వి.హెచ్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ సతీమణి వెన్న ఇందిరా**







**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ ఆగస్టు 31**

మార్కాపురం మండలం ధరిమడుగులోని ఇందిర ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్ వెన్న హనుమారెడ్డి సహకారంతో వినాయకుని ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఐదు రోజులపాటు వేదమంత్రాలతో వినాయక స్వామికి పూజలు నిర్వహించి ప్రత్యేక పూలతో అలంకరణ చేశారు. ఐదవ రోజు ఆదివారం నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా వినాయకుని లడ్డు వేలంపాటలో చైర్మన్ సతీమణి ఇందిరా పాల్గొన్నారు. కళాశాల సిబ్బంది లడ్డు పోటాను పోటీగా పాటను కొనసాగించారు. కళాశాల లైబ్రరీయన్ ప్రకాష్ రావు 45 వేలకు లడ్డును సొంతం చేసుకున్నారు. కళాశాల చైర్మన్ వెన్న హనుమారెడ్డి సతీమణి ఇందిర చేతుల మీదుగా లడ్డును అందజేశారు. అనంతరం వినాయకుని ఊరేగింపు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గణనాధుని ఊరేగింపులో అధ్యాపకులు, విద్యార్థి, విద్యార్థునులు, కళాశాల సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొని డీజే పాటలతో స్టెప్పులు వేశారు.

## 10,200 రూపాయలకు వరసిద్ధి వినాయక స్వామి లడ్డును కైవసం చేసుకున్న ముంతాజ్ భేగం జట్టు.

**మతసామరస్యాన్ని చాటి చూపిన ముంతాజ్ బేగం.**

**వినాయక స్వామి లడ్డును అందజేసి అభినందించిన ప్రగతి కళాశాల డైరెక్టర్ సందీప్ రెడ్డి దంపతులు.**



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 31**

వరసిద్ధి వినాయక స్వామి లడ్డు వేలం పాటలో పాల్గొని లడ్డూను10,200 రూపాయలకు కైవసం చేసుకున్న ముంతాజ్ బేగం మతసామరస్యాన్ని చాటి చెప్పింది. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొమరోలు లోని ప్రగతి జూనియర్ కళాశాలలో ఆగస్టు 27వ తేదీ న విఘ్నేశ్వర స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, గత ఐదు రోజులుగా నిత్య పూజలు, నిత్య అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కాగా ఆదివారం గణనాథుని విగ్రహానికి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఆ సందర్భంగా కళాశాల ఆవరణలో వరసిద్ధి వినాయక స్వామి లడ్డూ వేలం పాటను నిర్వహించారు. కళాశాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులతో పాటు కుల మతాల కతీతంగా మండల ప్రజలు సైతం వేలంపాటలో పాల్గొనవచ్చని కళాశాల డైరెక్టర్ సందీప్ రెడ్డి శనివారం ప్రకటించారు. దీనితో ఆదివారం నిర్వహించిన లడ్డు వేలంపాటలో ఆ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు పలు వీధుల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు . పోలీస్ స్టేషన్ రోడ్డు వీధిలో నివాసం ఉంటున్న ముంతాజ్ బేగం తమ తోటి మరో నలుగురు మహిళలతో కలిసి జట్టుగా ఏర్పడి వేలంపాటలో పాల్గొన్నారు. వేలంపాటలో చివరి వరకు పాడి 10,200 రూపాయలకు వరసిద్ధి వినాయక స్వామి లడ్డును ముంతాజ్ బేగం జట్టు కైవసం చేసుకుని మతసామరస్యాన్ని చాటి చెప్పింది .ఆమేరకు కళాశాల డైరెక్టర్ సందీప్ రెడ్డి దంపతులు ముంతాజ్ బేగం జట్టుకు వరసిద్ధి వినాయక స్వామి లడ్డును అందజేసి అభినందించారు.

## గిద్దలూరు మీదుగా తిరుపతికి స్పెషల్ ట్రైన్!



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 31**

జిల్లాలోని గిద్దలూరు మీదుగా తిరుపతికి ప్రత్యేక రైలు ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. సెప్టెంబర్ 9వ తేదీ నుండి నవంబర్ 25 వరకు ఈ రైలు జిల్లా గుండా తిరుపతికి చేరుకోనుంది. ప్రతి మంగళవారం చర్లపల్లి నుంచి రాత్రి 9.10 గంటలకు బయలుదేరి జిల్లాలోని మార్కాపురం, గిద్దలూరు స్టేషన్ల మీదుగా నంద్యాలకు చేరుతుంది. అక్కడి నుంచి తిరుపతికి వెళుతుందని అధికారులు తెలిపారు.

## స్టీల్ ప్లాంటు పరిరక్షణే ధ్యేయంగా వైసిపి పోరాటం చేస్తుంది -మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 31**



విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కని స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తుంటే కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయిన లేదని కనిగిరి మాజీ శాసనసభ్యులు విశాఖపట్నం పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు.ఆదివారం వైయస్సార్సీపి విశాఖ పట్నం జిల్లా వైసీపి విస్తృత స్థాయి సమావేశం మద్దిలపాలెం వైసీపీ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆధ్వక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ తో కలిసి కదిరి బాబురావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తే రాజీనామాలు చేస్తామన్న అప్పటి టీడీపి ఎమ్యెల్యే లు నేడు నోరు మెదపడం లేదన్నారు .స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేఖంగా త్వరలో యాక్షన్ ప్లాన్ రూపొందించి కూటమి ప్రభుత్వం పై వైసిపి పోరాటం చేస్తుందని అన్నారు. విశాఖ జిల్లాలో బూత్ ,పట్టణ ,మండల కమిటీలు త్వరగా పూర్తి చేయాలన్నారు .పార్టీ కోసం కష్టపడుతున్న నిజమైన వైసీపీ కార్యకర్తలకి పార్టీ పదవులు ఇవ్వాలని సూచించారు.నాడు వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ద్వారా పేదలకు లక్షల రూపాయలు లబ్ది చేకూరేదని నేడు కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలకు అన్యాయం చేసిందన్నారు .బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ ఇంటింటి కార్యక్రమం వేగవంతం చేసి కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు .ఈ సమావేశంలో మాజీ మంత్రి వర్యులు గుడివాడ అమర్నాద్ , పసుపులేటి బాల రాజు , సమన్వయ కర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, మొల్లి అప్పారావు , తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి ,శాసన మండలి సభ్యులు కుంభ రవి బాబు , మాజీ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి , తైనాల విజయ కుమార్ , తిప్పల గురుమూర్తి రెడ్డి , చింతలపూడి వెంకట రామయ్య , మాజీ నగర మేయర్ గోలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ కోటమూరి సతీష్ ,పార్టీ కార్యలయం పర్యవేక్షకులు రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 30 పోలీస్ యాక్ట్ కొనసాగింపు

**- డి.ఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు**

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 31**

శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తంగా, ఒంగోలు సబ్‌డివిజన్ పరిధిలో 2025 సెప్టెంబర్ తేదీ 01 నుండి 30 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఒంగోలు డీఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కాలవ్యవధిలో ప్రజా సంఘాలు, కార్మిక యూనియన్లు, రాజకీయ పార్టీలు, ఇతర సంస్థలు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు లేదా ధర్నాలు నిర్వహించకూడదని డిఎస్పీ స్పష్టం చేశారు. ఏదైనా కార్యాచరణ నిర్వహించాలనుకుంటే, సంబంధిత పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు.